క్లుప్తంగా

మంత్రి కాకాణికి సన్మానం



కావలి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి బుధవారం వచ్చారు. మంత్రిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.

నాడు-నేడు పనులు త్వరగా పూర్తిచేయాలి



ఉదయగిరి: మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న మనబడి నాడు-నేడు రెండో విడత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంఈఓ-2 తోట శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని అప్పసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పీఎంసీ కమిటీకి సూచనలు చేశారు. నిర్మాణాల్లో నాణ్యమైన వస్తువులను వాడాలన్నారు. ప్రతి కాంక్రీట్ పనికి రెండు పూటలా క్యూరింగ్ చేయాలన్నారు.పనుల ప్రదేశంలో విద్యార్థులు సంచరించకుండా కంచె లేదా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హెచ్‌ఎం విజయకుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు నా భూమి-నా దేశం ర్యాలీ

ఉదయగిరి: పట్టణంలో ఈ నెల 20న నా భూమి-నా దేశం ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ ఎస్ మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల్లో సేకరించిన మట్టిని ఒక కలశంలో ఉంచి సంప్రదాయబద్ధంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మట్టి కలశాన్ని ఢిల్లీకి పంపనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



ఉదయగిరి: పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన తోటి చంద్రప్ప కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేలు నగదును ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మట్ల లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు పంచాయతీ అరవపాళేనికి చెందిన ఆంథోని (55) బిట్రగుంట రైల్వేస్టేషన్‌లోని క్యాంటీన్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నారు. ఇటీవల విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10వేలు మంజూరు చేసింది. ఈ నగదును వైఎస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు సమక్షంలో సచివాలయ సిబ్బంది బుధవారం అందజేశారు.

పసుపు పంట పరిశీలన



ఉదయగిరి: బండగానిపల్లె రైతుభరోసా కేంద్రం పరిధిలో పసుపు పంటను ఏఓ ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారిణి జయశ్రీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పసుపు పంట సాగులో సస్యరక్షణ చర్యలను వివరించారు. పసుపు పంటలో జింకు లోపం ఉందని, తగిన మోతాదులో జింక్ వాడాలని సూచించారు. వీఏఏ కనిష్కారెడ్డి, రైతులక్కు రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జలదంకి: మండలంలోని తిమ్మసముద్రంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రామిరెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందిద్దాం



మాట్లాడుతున్న ఎంపీ బీద మస్తాన్‌రావు, పక్కన ఎమ్మెల్యే రామిరెడ్డి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీ బీద మస్తాన్‌రావు

అల్లూరు: 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందించే బాధ్యత తనతో పాటు అల్లూరు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై ఉందని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. అల్లూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ తనతో పాటు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి సొంత మండలమైన అల్లూరులో ఈదఫా కావలి నియోజక వర్గంలోనే ఎక్కువ మెజార్టీ తీసుకొచ్చే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో ఇతర పార్టీల నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో అభ్యర్థిని కూడా పెట్టుకోలేని దుస్థితిలో టీడీపీ ఉందన్నారు. తన పరిచయాలతో త్వరలోనే టీడీపీ నుంచి భారీగా చేరికలు ఉండబోతున్నాయన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ తనను ఎంతో ప్రోత్సహిస్తున్న బీద మస్తాన్‌రావుతో కలసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వచ్చే నెల 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. అందులో భాగంగా పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలను వివరించి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పొందుతుంటే ప్రతిపక్ష టీడీపీ నాయకులు అవినీతిలో కూరుకుపోయి జైలు పాలయ్యారని విమర్శించారు. టీడీపీ ఉనికిని కాపాడుకునేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. తద్వారా వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్, అల్లూరు పట్టణ, మండల అధ్యక్షులు దండా కృష్ణారెడ్డి, బీద రమేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన మేడా రామకృష్ణారెడ్డి, బిట్రగుంట రమేష్‌రెడ్డితో ఎంపీ బీద, ఎమ్మెల్యే రామిరెడ్డి

అల్లూరు: అల్లూరుకు చెందిన రామకృష్ణ విద్యాసంస్థల విశ్రాంత ప్రిన్సిపల్ మేడా రామకృష్ణారెడ్డితో పాటు ముఖ్యనాయకుడు బిట్రగుంట రమేష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

న్యాయం చేయాలి

కావలి: తన కుమార్తెను అల్లుడే కొట్టి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాడని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని దగదర్తి మండలం బోడగుడిపాడుకు చెందిన పోలుబోయిన రఘురామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుడ్లూరు మండలం రావూరు గ్రామానికి చెందిన గొల్లప్రోలు రాజేంద్రకు తన కుమార్తె పోలుబోయిన దివ్యను ఇచ్చి ఐదు నెలల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిపించినట్లు తెలిపారు. ఇటీవల భార్యాభర్తల నడుమ జరిగిన చిన్నపాటి గొడవ పెద్దది కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన కుమార్తెపై అల్లుడు దాడి చేశాడని, చనిపోవడంతో ఉరేసుకుని చనిపోయినట్లు చిత్రీకరించాడని ఆరోపించారు. తన కుమార్తె శరీరం నిండా కొట్టిన గాయాలు ఉన్నా పోలీసులు కూడా ఆత్మహత్యగా కేసు నమోదు చేశారని వాపోయారు. తన బిడ్డకు జరిగిన అన్యాయం మరో బిడ్డకు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.



వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



ఆత్మకూరులో లలితాదేవిగా జ్వాలాముఖి



ఆత్మకూరులో రాజరాజేశ్వరిగా కన్యకాపరమేశ్వరి



సంగం: బాలాత్రిపురసుందరిగా కామాక్షితాయి

ఆత్మకూరు: పట్టణంలోని అమ్మవారి ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అమ్మవారు వివిధ అలంకరణల్లో బుధవారం భక్తులను అనుగ్రహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి, జ్వాలాముఖి ఆలయంలో లలితాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, కాశీనాయన ఆశ్రమంలోని దుర్గాలయం, పంటవీధిలోని పార్వతీదేవి ఆలయం, శ్రీదేవి, భూదేవి సమేత అలఘనాథస్వామి ఆలయం, సుందరమ్మ కోదండ రామాలయంలో విశేషాలంకరణలు, పూజలు నిర్వహించారు.

బాలాత్రిపురసుందరీదేవిగా కామాక్షితాయి

సంగం: స్థానిక కామాక్షితాయి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో కామాక్షితాయి భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కాకు వెంకట కొండయ్య జ్ఞాపకార్థంగా భార్య రంగమ్మ, కుమారుడు, కుమార్తె వ్యవహరించారు.

మహాలక్ష్మిగా చింతాలమ్మ

చేజర్ల: మండలంలోని బోడిపాడులోని మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. యనమదలలోని చింతాలమ్మ ఆలయంలో మహాలక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఉభయకర్తలుగా మల్లినేని కుటుంబసభ్యులు వ్యవహరించారు.

శ్రీమహాలక్ష్మిగా పార్వతిదేవి

ఉదయగిరి: పట్టణంలోని పార్వతీపరమేశ్వర ఆలయంలో పార్వతీదేవి అమ్మవారు శ్రీమహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అనిల్‌శర్మ అమ్మవారికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు.

వరికుంటపాడు: తూర్పురొంపిదొడ్లలోని శ్రీమానసాదేవి ఆలయంలో అమ్మవారు కూష్మాండ దుర్గాదేవిగా భక్తులకు అభయమిచ్చింది. వరికుంటపాడులోని శ్రీనాగారపమ్మ ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం కల్పించారు.

కలిగిరి: తెల్లపాడులోని శ్రీభద్రకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారు సరస్వతిదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు.



చేజర్ల మండలం యనమదలలో..



ఉదయగిరిలో శ్రీమహాలక్ష్మిగా పార్వతిదేవి



కలిగిరి: తెల్లపాడులో సరస్వతిదేవిగా భద్రకాళి



వరికుంటపాడు: కూష్మాండ దుర్గాదేవి అలంకారం



వరికుంటపాడు: శ్రీమహాలక్ష్మిగా నాగారపమ్మ

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'



సోమశిల: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కలిగిరి: అనంతపురంలో రోగికి మందుల కిట్ అందజేస్తున్న మెట్టుకూరు చిరంజీవిరెడ్డి



దుత్తలూరు: వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

- మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు

ఆత్మకూరు: రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు వరమని మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో 1వ వార్డు సచివాలయం పరిధిలోని ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో తొలుత మూడు వైద్యశిబిరాలు నిర్వహించాలని నిర్ణయించగా, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో అన్ని సచివాలయాల పరిధిలోని ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించేందుకు ఆరు శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక వైద్యులతో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. కంటి వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం జగనన్న ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ అస్మా, వైస్‌చైర్మన్లు షేక్ సర్దార్, కౌన్సిలర్లు డాక్టర్ కౌసల్యమ్మ, రమాదేవి, కామాక్షయ్య నాయుడు, శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, రాజశేఖర్‌లతో పాటు పార్టీ నాయకులు షేక్ రహీం, అంద్రా సుబ్బారెడ్డి, ముజీబ్, కే చిన్నపరెడ్డి, జయపాల్‌రెడ్డి, జమీర్, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

310 మందికి వైద్యపరీక్షలు

మర్రిపాడు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 310 మంది వైద్యులు వైద్యపరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరికీ ఏడు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. పౌష్టికాహారం, ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వైద్యాధికారులు గోపీనాథ్, లీలావతి, రామకృష్ణ, వంశీ, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని బోయలచిరివెళ్లలో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, పమిడిపాడు సర్పంచ్ సతీష్, సచివాలయ కన్వీనర్ రావూరు శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు హజరత్‌రెడ్డి, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, ఈఓఆర్డీ ఉషారాణి, ఏఓ శ్రీనివాసరావు, వైద్యాధికారులు దేవానంద్, అనూష, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీఓ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగుపల్లి, కామిరెడ్డిపాడు, గౌరవరం గ్రామాల ప్రజలు హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలి శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యసేవలు అందిస్తున్న తీరుపై ఆరాతీశారు. గౌరవరం సర్పంచ్ ఎస్ సుబ్బారావు, ఎంపీటీసీ, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, పరిశీలకులు ప్రతాప్, శివ, నారాయణస్వామి, పెంచలయ్య, ప్రభుదాస్, వైఎస్సార్‌టీఎఫ్ సభ్యుడు డానియేల్, వైద్య,, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

దుత్తలూరు: పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు లెక్కల లక్ష్మీకాంతమ్మ తెలిపారు. మండలంలోని భైరవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు నిపుణులైన వైద్యులతో వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, కమ్మవారిపాళెం సొసైటీ అధ్యక్షుడు తుమ్మల వెంగయ్యచౌదరి, జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, తిప్పిరిబోయిన వెంగయ్య, మేకపాటి సురేంద్ర, చుండి చైతన్య, బంకా వెంగళరెడ్డి, అల్లూరి వెంకటరెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీపురంలో..

మండలంలో లక్ష్మీపురంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.



కొండాపురం మండలం పార్లపల్లిలో..



మర్రిపాడులో...

కొండాపురం: మండలంలోని పార్లపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు.వివిధ గ్రామాలకు చెందిన 535 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి 46 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారికి ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. 24 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, సర్పంచ్ పెనుబాకల శైలజ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఎంఈఓ ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, పీహెచ్‌ఎన్ఓ పద్మావతి, డాక్టర్లు వినీత, లక్ష్మీనారాయణమ్మ, రేవంత్, హర్షవర్ధన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పెనుబాకల రవీంద్రరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కలిగిరి: మండలంలోని అనంతపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. 310 మందికి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఎంపీపీ మెట్టుకూరు శిరీష, ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, వైద్యాధికారిణి గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఆరోగ్య పరీక్షలకు పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు



ఆత్మకూరురూరల్: మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి



ఆత్మకూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ల పంపిణీ

పంచముఖ శక్తి గణపతికి విశేష పూజలు



మర్రిపాడు: డీసీపల్లిలోని పంచముఖ శక్తి గణపతి ఆలయంలో అర్చకుడు పాశర్లపూడి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

నేడు నేలతల్లికి నమస్కారం..వీరులకు వందనం

ఆత్మకూరురూరల్: మేరీ మట్టి..మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో నేలతల్లికి నమస్కారం..వీరులకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర సమరయోధులతో పాటు విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన కేంద్ర, రాష్ట్ర సాయుధ దళాల వీరులకు నివాళులర్పించనున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల వలంటీర్లు, ఉపాధి సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీజీబీ మేనేజర్ శోభన్‌బాబు

ఉదయగిరి: మండలంలోని వెంగళరావునగర్‌లో గండిపాళెం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కే శోభన్‌బాబు మాట్లాడుతూ నాబార్డు సౌజన్యంతో చైతన్య జానపద కళాబృందంతో బ్యాంకు పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, సురక్ష బీమా యోజన, ఏపీవై పథకాలపై అవగాహన కల్పించారు. విద్య, వ్యాపార, గృహ రుణాలను తక్కువ వడ్డీకే అందజేస్తున్నామని తెలిపారు. పొదుపు రుణాలు మహిళలకు విరివిగా అందిస్తున్నామన్నారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకుని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌ఆఫీసర్ జీ ఇంతియాజ్, మెసెంజరు చినఖాసీం, పొదుపు అధికారిణి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు



చేజర్ల: మండలంలోని ఆదూరుపల్లిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేజర్ల ఎస్సై మరిడినాయుడు చర్యలు చేపట్టారు. సలీంబాషా హార్డ్‌వేర్ అండ్ ఇంజినీరింగ్ వర్క్ సహకారంతో ఆరో చోట్ల డివైడర్ల వద్ద బుధవారం రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఆదూరుపల్లి కూడలిలోని డివైడర్ల వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు.